# 21

# దేవుడు జాలిచూపించిన రాజు

## ఇశ్రాయేలు రాజైన యెహోయాహాజు

## (2 రాజులు 13:1-9, 22)

దేవుడెలా ఉంటాడు? ఈ ప్రశ్నకు జవాబిచ్చుటకు బైబిలు విస్తారంగా వ్రాయబడినది. 2 రాజులు నుండి అతి స్పష్టమైన జవాబు ఏమంటే, దేవుడు నీతికి ప్రతిఫలమిచ్చి తప్పును మరియు చెడును శిక్షించువాడు. ఈయన తన ప్రజలు తనకు విధేయులైనప్పుడు దీవించునట్లు, అవిధేయులైనప్పుడు శపించునట్లు నిబంధన చేయు దేవుడు. దేవుని యొక్క ఆ వైఖరిని "ప్రతిఫలమిచ్చు స్వభావం" అని పిలుస్తారు. దేవుడు ప్రతివారి క్రియలను బట్టి శిక్షిస్తాడు లేక బహుమానము యిస్తాడు. 2 రాజుల గ్రంథమును చదువువారు దేవుని యొక్క ఆ వైఖరిని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది; మనం కూడ దానిని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

దేవుని గూర్చి మరోక సత్యాన్ని 2 రాజులు తెలియజేస్తుంది: ఆయన కొన్నిసార్లు ఎవరిగురించైనా విచారపడినప్పుడు, వారిని దీవిస్తాడు. వారి పట్ల జాలి పడతాడు కాబట్టి దయచూపిస్తాడు. దేవుని యొక్క వైఖరిని అలాగే ప్రతిఫలమిచ్చు ఆయన స్వభావమును మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

చెడు జరిగించువారి పట్ల కూడా – దేవుని జాలికి ఒక ఉదాహరణ యెహోయాహాజు పాలనలో కనిపిస్తుంది. యెహూ కుమారుడైన యెహోయాహాజు ఇశ్రాయేలీయుల పదకొండవ రాజు. మనకతని గురించి తెలియ దగినదంతా 2 రాజులు 13:1–9 నుండి వస్తుంది:

> యూదా రాజైన అహజ్యా కుమారుడైన యోవాషు (యెహోయాషు) ఏలుబడిలో ఇరువది మూడవ సంవత్సరమందు యెహూ కుమారుడైన యెహోయాహాజు షోమ్రోనులో ఇశ్రాయేలీయులను ఏలనారంభించి పదిహేను సంవత్సరములు ఏలెను. ఇతడు ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను. కాబట్టి యెహోవా కోపము ఇశ్రాయేలువారి మీద రగులుకొనగా ఆయన సిరియా రాజైన హజాయేలు దినములన్నిటను హజాయేలు కుమారుడైన బెన్హదదు దినములన్నిటను ఇశ్రాయేలవారిని వారి కప్పగించెను. అయితే యెహోయాహాజు యెహోవాను వేడుకొనగా యెహోవా సిరియా రాజు చేత బాధనొందిన ఇశ్రాయేలువారిని కనికరించి అతని మనవి నంగీకరించెను. కావున యెహోవా ఇశ్రాయేలవారికి ఒక రక్షకుని అనుగ్రహింపగా అతనిచేత ఇశ్రాయేలు వారు సిరియనుల వశములో నుండి తప్పించుకొని మునుపటివలె స్వస్థానములలో కాపురముండిరి. అయినను ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు యరొబాము కుటింబికులు చేసిన పాపములను వారు విడువక వాటిననుసరించుచు వచ్చిరి. మరియు ఆ దేవతాస్తంభమును షోమ్రోనులో నిలిచి యుండెను. రౌతులతో ఏబదిమందియు రథములలో పదియు కాల్బలములో పదివేల మందియు మాత్రమే యెహోయాహాజు దగ్గర

ఉండిరి; మిగిలిన వారిని సిరియా రాజు దుళ్ళగొట్టిన ధూళివలె నాశనము చేసియుండను. యెహోయాహాజు చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసిన దానినంతటిని గూర్చియు, అతని పరాక్రమమును గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. యెహోయాహాజు తన పితరులతో కూడ నిద్రించి షోమ్రోనులో పాతిపెట్టబడెను; అతని కుమారుడైన యెహోయాషు అతనికి మారుగా రాజాయెను.

యెహోయాహాజు కథ నాటక రూపములో చెప్పబడినది. ఆరు చర్యలలో అది తెలుపబడినది.

## మొదటి చర్య: ఇశ్రాయేలీయులు పాపము చేసిరి

ఈ నాటకపు మొదటి చర్యలో, రాజైన యెహోయాహాజు మరియు ఇశ్రాయేలు జాతి మొత్తం పాపం చేశారు. యెహోయాహాజు, "ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను" (2 రాజులు 13:2). ఇప్పటిలాగే, అప్పుడు దేవుని ప్రజలు పాపము చేయుటకు ఇష్టపడ్డారు. *హెచ్చరికను లక్ష్యపెడదాము: పాత నిబంధనలో దేవుడు ఎన్నుకొనిన జనాంగం పాపము నుండి మినహాయింపబడలేదు, లేక క్రైస్తవులు పాపమునుండి మినహాయింపు కాదు (1 కొరింథీయులకు 10:12).*

## రెండవ చర్య: దేవుడు ఇశ్రాయేలీయులను శిక్షించాడు

ఇశ్రాయేలు పాపమును బట్టి ముందుగా చెప్పదగిన ఫలితాలు, నాటకపు రెండవ చర్యలో, దేవుడు అరమీయులను (సిరియనులు) ఇశ్రాయేలీయుల పైకి పంపుట ద్వారా వారిని శిక్షించాడు. గ్రంథం ఇలా చెబుతుంది. "కాబట్టి యెహోవా కోపము ఇశ్రాయేలువారి మీద రగులుకొనగా ఆయన సిరియా రాజైన హజాయేలు దినములన్నిటను హజాయేలు కుమారుడైన బెన్హదదు దినములన్నిటను ఇశ్రాయేలువారిని వారికి అప్పగించెను" (2 రాజులు 13:3).

ఈ వచనాలలో వివరించబడిన శిక్ష ముందుగా సూచించదగినది. ఎందుకంటే, ఇశ్రాయేలీయుల చరిత్ర అంతటిలో, దేవుడు ఎప్పుడూ తన ప్రజలను అణగద్రోక్కుటకో, జయించుటకో, ఇతర దేశాల వారిని ఉపయోగించుట ద్వారా వారిని శిక్షించాడు. ఉదాహరణకు, తన ప్రజలుతో దేవుని సంబంధములో మరల మరల సంభవించు కాలచక్ర పద్ధతిని న్యాయాధిపతుల పుస్తకం వివరిస్తుంది: (1) ప్రజలు పాపం చేశారు, (2) వారిని అణగద్రోక్కుటకు దేవుడోక దేశాన్ని వారి మీదికి పంపాడు, (3) అణగద్రోక్కబడిన ప్రజలు విమోచన కొరకు దేవునికి మొఱ్ఱపెట్టారు, మరియు (4) దేవుడు వారి బానిసత్వము నుండి వారిని కాపాడుటకు రక్షకుని - న్యాయాధిపతిని పంపాడు. (5) అప్పుడు మరల చక్రం తిరుగుతుంది. ఇశ్రాయేలు రాజైన యెహోయాహాజును గూర్చిన వృత్తాంతములో ఇదే మాదిరిని మనం చూడవచ్చును. ప్రజలు పాపం చేశారు, కాబట్టి దేవుడు వారిని శిక్షించుటకు సిరియనులను వారి మీదికి పంపించాడు.

తన ప్రజలకు విరోధముగా వారిని అణచుటకు పంపించుటలో దేవుని ఉద్దేశమేమై ఉంటుంది? స్పష్టంగా ఆయన వారిని శిక్షించాలనుకొన్నాడు. దేవుడు పరిశుద్ధుడు

న్యాయవంతుడు కాబట్టి పాపం శిక్షింపబడాలి. మరియు ఆయన వారిని మారుమనస్సునకు తెచ్చుట కొరకు, తన ప్రజలను శిక్షించాడు లేక దండించాడు. కొన్ని సార్లు వారు మారు మనస్సు పొందారు; కొన్ని సార్లు పొందలేదు.

దేవుడు నేడు కూడ పాపాన్ని శిక్షిస్తాడు, కాని ఆ పద్ధతిలో కాదు. చెడు ప్రభల వచ్చు, మంచివారు తరచూ శ్రమ పొందవచ్చును. మనం గుర్తుంచుకోవలసిన దేమంటే, *చివరకు పాపం శిక్షింపబడాలి ఈ జీవితములో కాకపోతే, నిత్యత్వములో శిక్షింపబడాలి.*

## మూడవ చర్య: యెహోయాహాజు దేవునివైపు తిరిగాడు

ఈ నాటకపు మూడవ చర్యలో యెహోయాహాజు దేవుని వైపు తిరిగాడు. 2 రాజులు 13:4లో మనం "అయితే యెహోయాహాజు యెహోవాను వేడుకొనగా" అని చదువుతాము. యెహోయాహాజు స్పందన సహజమైనదని, అది ఎదురుచూడబడినది అని మనమాలోచించవచ్చును. న్యాయాధిపతుల కాలములో ప్రజలు అణచబడినప్పుడు, వారు అదే చేశారు (ఉదా., న్యాయాధిపతులు 3:9 చూడు). ఈనాడు కూడ, వారి దైనందిన జీవితంలో దేవునితో అవసరం లేదనుకొన్న ప్రజలు, సమస్యలను ఎదుర్కొన్నప్పుడు వారు తరచూ ఆయనకు మొఱ్ఱపెడతారు.

ఇశ్రాయేలు రాజులు సమస్యల సమయంలో కూడ దేవుని దయను వెదకుటకు చూడలేదు. ఉత్తర రాజ్యము యొక్క రాజులలో యెహోయాహాజు మాత్రమే "దేవుని వెదకెను"[1] అని అతని గూర్చి చెప్పబడినట్లు హెర్బర్ట్ లాక్యర్ చెప్పాడు. ఆ రాజులు, ప్రభువైన యెహోవాయందు వారికి కొద్దో గొప్పో విశ్వాసం ఉన్నప్పటికి, విగ్రహారాధనలో మునిగిపోయి, ఇతర దేవతల యందు భక్తి నిలిపి, ఉపశమనం కొరకు నిజదేవుని వెదుకక, ఇతర మార్గాలు అన్వేషించారు. కాబట్టి, యెహోయాహాజు దేవునికి పెట్టిన మొఱ్ఱ, నిజమైన మారుమనస్సు అయినట్లయితే,[2] అభినందించదగిన ఆత్మీయ సాధనగా తెలియజేయబడినది.

ఈ నాటికలో మన కొరకు ఉన్న పాఠమేమిటి? ఈ భాగములో యెహోయాహాజు, ఇశ్రాయేలు చరిత్రలో అనేక సందర్భాలలో ఒక దానిని జాగ్రత్త పెట్టాడు "ఆయన మాదిరిని అనుసరించుము" అని మనం రాజును చూచి చెప్ప వచ్చును. మనం సమస్యలలో ఇరక్కున్నప్పుడు, మనంచేయగల శ్రేష్ఠమైన సంగతి ఏమంటే, దేవుని వైపు తిరగటం! మనం దేవుని వైపు తిరుగుటను ఇతర చర్యలు అనుసరిస్తాయి, అయితే మనం నేర్చుకోవలసిన ప్రాముఖ్యమైన పాఠం ఏమంటే, *మనం రక్షణ మరియు సహాయం కొరకు చివరగా చూడవలసిన ఆధారం దేవుడే!*[3]

## నాలుగవ చర్య: దేవుడు యెహోయాహాజు మొఱ్ఱ విన్నాడు

నాటకంలోని నాలుగవ చర్యలో, "యెహోవా సిరియా రాజు చేత బాధనొందిన ఇశ్రాయేలువారిని కనికరించి అతని మనవి నంగీకరించెను" (2 రాజులు 13:4) అని మనం చూస్తాము. యెహోయాహాజు మనవిని దేవుడు విన్నాడు! దేవుడెప్పుడు, ఇప్పుడు సజీవుడై ఉండి, ఆయన ప్రజల ప్రార్థనలను శ్రద్ధగా వినుటకు ఇష్టపడుచున్నాడు (మత్తయి 7:7, 8). దేవుని పిల్లలు దేవుని సహాయాన్ని వెదకినప్పుడు, *ఆయన వారి మనవి వింటున్నాడని వారు నమ్మిక కలిగియుండాలని*, ఈ వాక్య భాగం మనకు గుర్తు చేయాలి!

అయినప్పటికి, దేవుడు ఎందుకు యెహోయాహాజు మొఱ్ఱవిన్నాడు అను దాని గూర్చి గ్రంథం చెప్పేది ఆసక్తి కలిగిస్తుంది: "యెహోవా సిరియా రాజు చేత బాధనొందిన ఇశ్రాయేలు వారిని కనికరించి" (2 రాజులు 13:4) అని చెబుతుంది. యెహోయాహాజు నీతిమంతుడో, లేక ఇశ్రాయేలు జనాంగం నీతిగలదనో దేవుడు అతని మొఱవిన్నాడని రాజుల గ్రంథకర్త చెప్పుట లేదు. ఆయన ఇశ్రాయేలు జనాంగం మారుమనస్సు నొంది వారి మార్గములు మార్చుకొన్నారు కనుక దేవుడు అతని మొఱ్ఱ విన్నాడని కూడ గ్రంథకర్త చెప్పుట లేదు. వాస్తవానికి గ్రంథం ఇలా చెబుతూ పోతుంది, "యరొబాము కుటుంబికులు చేసిన పాపములు వారు విడువక వాటి ననుసరించుచు వచ్చిరి" (13:6). ఇశ్రాయేలు ప్రజలు నిజంగా మారుమనస్సు పొందలేదు, మారుమనస్సు, జీవితం మరియు ప్రవర్తన మార్పును కోరుతుంది. దేవునికి వ్యతిరేకంగా పాపము చేసినందుకు కాదు, కాని కేవలం వారు దేవుని చేత శిక్షింపబడినందుకు ఒక వేళ వారు విచారించి ఉంటారు. అలాంటి విచారాన్ని పౌలు, "లోక సంబంధమైన దుఃఖము" (2 కొరింథీయులకు 7:10) అని పిలిచాడు.

యెహోయాహాజు నీతినిబట్టో, లేక మారుమనస్సును బట్టో దేవుడు అతని మొఱ్ఱ వినకపోయినట్లయితే, మరెందుకు దేవుడు అతని మొఱ విన్నాడు? దేవుడు యెహోయాహాజు మొఱ్ఱవిని, ఇశ్రాయేలీయులకు ఉపశమనం అనుగ్రహించుటకు రెండు కారణాలను 2 రాజులు గ్రంథం తెలియజేస్తుంది.

## దేవుని దయ

ఈ భాగంలో కనిపిస్తున్న ఒక కారణం ఏమంటే, దేవుడు "ఇశ్రాయేలువారు బాధనొందుట చూచాడు." మరొవిధంగా, ఇశ్రాయేలీయులు బాధనొందుతూ దాని కొరకు విచారించటం దేవుడు చూచాడు. వారి పట్ల ఆయనకున్న దయ, యెహోయాహాజు మొఱ్ఱవిని ఇశ్రాయేలీయులకు సహాయము చేయుటకు నడిపించినది. అలాంటి సంఘటనే ద్వేషింపబడిన యాకోబు భార్య లేయా విషయంలో జరిగింది. "లేయా ద్వేషింపబడుట యెహోవా చూచి ఆమె గర్భము తెరిచెను, రాహేలు గొడ్రాలైయుండను" (ఆదికాండము 29:31) అని బైబిలు చెబుతుంది. లేయా "ద్వేషింపబడుటవలన," దేవుడామే పట్ల దయజూపించాడు. ఈ వృత్తాంతలనుండి కొన్ని సార్లు దేవుడు, బాధనొందుచున్న వారి పట్ల జాలిపడి, వారు సహాయము పొందుటకు అర్హులైనా కాకపోయినా, వారికి సహాయం చేయుటకు నిర్ణయించుకొంటాడు. ఒక వేళ దేవుని దయను మనం ఈ క్రింది సంఘటనతో పోల్చవచ్చును, ఒక దయగల వ్యక్తి నగర వీధిలో నడుస్తూ, ఇద్దరు పెద్ద పిలలు ఒక చిన్నపిల్లవానిని నిర్బంధించి భయపెట్టటం చూచి, అతడు వారి దగ్గరకు వెళ్లి వారిని నిరోధించాడు; ఇది ఆ పిల్లవాని గూర్చి అతనికేమైనా తెలిసి కాదుగాని, కేవలం అతని పట్ల జాలిపడినందున చేశాడు. అయినా కూడ, తమకుతాము సహాయం చేసుకోలేని వారి పట్ల దేవుడు కనికరపడుట వలన కొన్ని సార్లు వారికి సహాయం చేస్తాడని బైబిలు సూచిస్తుంది.

## దేవుని వాగ్దానాలు

దేవుడు యెహోయాహాజు ప్రార్థన విని ఇశ్రాయేలీయులకు సహాయం చేయుటకు మరొక కారణం 2 రాజులు 13:22, 23 తెలియజేస్తుంది:

> యెహోయాహాజు దినములన్నియు సిరియా రాజైన హజాయేలు ఇశ్రాయేలు వారిని బాధపెట్టెను. గాని యెహోవా వారి మీద జాలిపడి వారియందు దయ ఉంచి, అబ్రాహాము ఇస్సాకు యకోబులతో తాను చేసియున్న నిబంధనను బట్టి వారియందు లక్ష్యము నిలిపి, వారిని నాశనము చేయనొల్లక యిప్పటికిని తన సముఖములో నుండి వారిని వెళ్ళగొట్టక యుండెను.

ఇశ్రాయేలీయుల విడుదల, వారి పితరులతో దేవుడు చేసిన నిబంధన నెరవేర్చుటకు సహాయబడుతుందన్న వాస్తవానికి ఇక్కడ దేవుని దయగల జాలిగల ఆదరణను గ్రంథకర్త ఆపాదించాడు. మరో విధంగా, బాధనుండి విడిపింపబడు అర్హత ఇశ్రాయేలీయులకు లేనప్పటికి, దేవుడు ఇంతకు ముందు చేసిన వాగ్దానములను బట్టి ఏదో రకంగా వారిని విడిపించాడు. ఈ సమయంలో, ఏదో ఒక రకముగా ఇశ్రాయేలీయులను విడిపించుట, అబ్రాహాము సంతానము ద్వారా మానవ జాతిని దీవించు దేవుని ప్రణాళికను సంపూర్తి చేయు దేవుని సాధనముగా నున్నది.

యరొబాము II సింహాసనానికి వచ్చిన తరువాత, ఇశ్రాయేలీయుల చరిత్రలో తరువాత అధ్యాయములో ఇలాంటి ఉద్దేశమే కనుగొనబడినది. యరొబాము విజయాన్ని గ్రంథకర్త వివరిస్తున్నాడు:

> ఏలయనగా అల్పులేమి ఘనులేమి ఇశ్రాయేలు వారికి సహాయులెవరును లేకపోయిరి. యెహోవా ఇశ్రాయేలు వారు పొందిన బాధ ఘోరమైనదనుకొనెను. ఇశ్రాయేలీయుల పేరు ఆకాశము క్రిందనుండి తుడిచి వేయనని యెహోవా సెలవిచ్చియుండెను. గనుక యెహోయాషు కుమారుడైన యరొబాము ద్వారా వారిని రక్షించెను (2 రాజుల 14:26, 27).

ఇశ్రాయేలు వారు బహుగా బాధింపబడ్డారు కాబట్టి, దేవుడు వారిపై జాలి చూపించడని గ్రంథకర్త మరొకసారి నొక్కి వ్రాస్తున్నాడు, మరియు దేవుని విడుదల ఆయన హెచ్చరికలను అధిగమించలేదని తెలియజేస్తున్నాడు. అంటే, దేవుడు తన ప్రజలను శిక్షించాలనుకొన్నాడు కాని నాశనం చేయాలనుకోలేదు. సూచన ఏమంటే, ఇశ్రాయేలీయులు విడుదలకు తగినవారు కారు, కాని ఏదో ఒక విధంగా ముందుగా ఆయన చేసిన వాగ్దానమంతటికి సంబంధించినదై ఉంది.

దేవుడు తన ప్రజల మొఱ్ఱవిని వారిని దీవించినప్పుడు, దాని అర్థం తప్పనిసరిగా వారు దానికి తగిన వారని కాదు అని ఈ వాక్య భాగాలు తెలియజేస్తున్నాయి. ఆయన వారి మీద జాలిపడుతున్నాడు కాబట్టి, ఆయన సహజంగా అది చేయవచ్చు లేక అలా చేయుట మానవాళి కొరకైన దేవుని గొప్ప ప్రణాళిక నెరవేర్చుట కొరకై ఉంటుంది.

యెహోయాహాజు మొఱ్ఱ దేవుడు విన్నాడు అను వాస్తవము నుండి తన ప్రజల బాధను బట్టి *ఆయన తాకబడి కదిలింపబడవచ్చును అని మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది. మన బలహీనతలను బట్టి కదిలింపబడి,* మనం సమస్యలలో ఉన్నప్పుడు మనమీద జాలిపడు దేవునియందు మనం నమ్మిక యుంచి ఆయనను సేవించవచ్చును!

### అయిదవ చర్య: దేవుడు ఇశ్రాయేలీయులకు ఉపశమనం కలిగించాడు

యెహోయాహాజును గూర్చిన ఈ నాటకపు ఐదవ చర్యలో దేవుడు రాజుకు, రాజు

స్వాధీనంలో ఉన్న ప్రజలకు విడుదల తెచ్చాడు. యెహోయాహాజు మనవి "వినుట" వలన, మరియు ఆయన "ఇశ్రాయేలీయులకు విమోచకుని ఇచ్చాడు, దానినిబట్టి వారు సిరియనుల చేతినుండి తప్పించుకొన్నారు" (2 రాజులు 13:5) అని మనం చదువుతాము.

దేవుడు "విమోచకుని" లేక "రక్షకుని" ద్వారా ఇశ్రాయేలీయులకు ఉపశమనం పంపించాడని ఈ వాక్య భాగం నిస్సంకొచముగా బోధిస్తుంది. అయితే, విమోచకుడెవరో, లేక విమోచన ఎప్పుడు వచ్చిందో అది చెప్పలేదు. వ్యాఖ్యానకర్తల[4] ద్వారా సహజంగా ప్రతిపాదింపబడిన సాధ్యతలలో, రెండు బాగా నమ్మదగినవి. (1) సిరియా ఇశ్రాయేలీయులను విడచి వెళ్లుట తప్పనిసరి చేయునట్లు, సిరియాపై దండెత్తిన అన్యరాజే "విమోచకడై" యుండవచ్చును. ఇదే జరినట్లయితే, యెహోయాహాజు దినములనే విడుదల లభించి ఉంటుంది. (2) తరువాత వచ్చిన ఒకరిద్దరు ఇశ్రాయేలు రాజులను ఇది సూచించవచ్చును – యెహోయాషు మరియు యరొబాము II వారు తరువాత ఇశ్రాయేలీయులను రక్షించిన వారుగా చెప్పబడ్డారు (2 రాజులు 13:25; 14:27 చూడుము). ఇది నిజమయితే, యెహోయాహాజు మరణించేవరకు "రక్షకుడు" వచ్చి ఇశ్రాయేలీయులను రక్షించి ఉండడు.

ఈ రెండు సందర్భాలలో దేవుడు తన దయగల గుణమును బట్టి మరియు ఇశ్రాయేలీయుల కొరకైన తన ప్రణాళికను బట్టి తన ప్రజలను విమోచించాడు! *నేడు కూడ, మనం ప్రార్థనలో పట్టుదల కలిగియున్నట్లయితే, మనమాయన ముందుంచే సమస్యలనుండి దేవుడు విడిపిస్తాడని ఎదురు చూడవచ్చును.*

## ఆరవ చర్య: ఇశ్రాయేలీయులు పాపములో కొనసాగుచున్నారు

చివరి చర్య – అరవది – మిగిలిపోయింది. దేవుడు ఇశ్రాయేలీయులను విమోచించిన తరువాత ఏమి జరిగింది? గ్రంథం ఇలా చెబుతుంది:

> కావున యెహోవా ఇశ్రాయేలువారికి ఒక రక్షకుని అనుగ్రహింపగా అతనిచేత ఇశ్రాయేలువారు సిరియనుల వశములోనుండి తప్పించుకొని మునుపటివలె స్వస్థానములలో కాపురముండిరి.[5] అయినను ఇశ్రాయేలువారు పాపములను వారు విడువక వాటిననుసరించుచు వచ్చిరి. మరియు ఆ దేవతా స్తంభమును షోమ్రోనులో నిలిచియుండెను. రౌతులలో ఏబది మందియు రథములలో పదియు కాల్బలములో పదివేల మందియు మాత్రమే యెహోయాహాజు దగ్గర ఉండిరి; మిగిలినవారిని సిరియా రాజు దుళ్లకొట్టిన ధూళివలె నాశనము చేసి యుండెను (2 రాజులు 13:5–7).

ఈ వచనాలు ఇశ్రాయేలీయులు విమోచింపబడిన తరువాత పరిస్థితిని గూర్చి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది: (1) వారింతకు ముందున్నటువంటి నివాసాలలో కాపురమున్నారు. (2) వారి విమోచన వారిని మతపరంగా, ఆత్మ సంబంధంగా మార్చలేదు: వారింకా ఆ రెండు బంగారు దూడలను, దేవతాస్తంభమును ఆరాధిస్తున్నారు. (3) వారు సిరియనుల నుండి రక్షింపబడిన తరువాత కూడ, సైనిక పరంగా చూస్తే వారి పరిస్థితి బహు బలహీనముగా ఉన్నది. వారు, యుద్ధమునకు వెళ్లదగిన ఏబదిమంది రౌతులను, పది రథములను మరియు పదివేలమంది కాల్బలమును మాత్రమే కలిగియున్నారు.

కథలో విచారణకరమైన భాగం, బహుశా, వారికి బుద్ధి వచ్చునట్లు చేసిన అనుభవం వారిని మార్చలేదు. వారి తప్పులనుండి వారేమి నేర్చుకొనలేదు. వారిని బాధపెట్టి మరియు

బాధనుండి విడిపించుట ద్వారా దేవుడు వారిని క్రమపరచాలని చూచాడు; కాని వారి హృదయాలు పాఠం నేర్చుకొనుటకు బహుగా కఠినపరచబడ్డాయి.

## మన కొరకు పాఠాలు

ఈనాడు బాధలలో ఉన్నప్పుడు ఎంతమంది దేవునికి మొఱ్ఱపెడుతున్నారు? దేవుడు వారి మొఱ్ఱ విని సహాయం చేస్తే, వారు దేవుని మరచి మరలా వారి పాప మార్గములకు తిరిగినట్టు కనిపిస్తుంది. మనం నేర్చుకోవలసిన పాఠం, *దేవుడు మనలను గుణపరచి మన బాధలనుండి మనలను విడిపించినప్పుడు, మనం మన మార్గములను విడచి దేవుని వైపునకు తిరుగవలసిన అవసరం ఉంది.*

యెహోయాహాజు పరిపాలన, న్యాయాధిపతుల పుస్తకంలోను ఇతర సమయాలలోను తరచుగా కనిపించు దేవుని ప్రజల మాదిరిని ప్రతిబింబిస్తుంది: (1) ఇశ్రాయేలీయులు పాపం చేస్తారు, (2) వారు మారుమనస్సు పొందునట్లు దేవుడు వారిని శిక్షిస్తాడు, (3) ప్రజలు దేవునికి మొఱ్ఱపెడతారు, (4) వారి అణచివేతలనుండి దేవుడు వారికి ఉపశమనం కలిగిస్తాడు మరియు (5) ప్రజలు మరలా విశ్వాసఘాతకులుగా మారుతారు.

దీనంతటినుండి దేవుని గూర్చి మనమేమి నేర్చుకోవాలి? ఆయన పాపాన్ని శిక్షిస్తాడు! దానితో పాటు, యెహోయాహాజు సందర్భం నుండి దేవుడు దయగల దేవుడని మనం గుర్తించాలి, "ఎవరూ నశించాలని యిచ్ఛయింపక" (2 పేతురు 3:9; KJV). బాధింపబడువారి పట్ల ఆయన తరచుగా జాలిపడతాడు లేక విచారపడతాడు; తన కరుణను బట్టి ఆయన వారి బాధలనుండి వారికి ఉపశమనం కలిగిస్తాడు.

మనం సేవించేది దయగలిగిన దేవుడు, సమస్యలలో ఉన్న వారిపట్ల జాలి చూపువాడు, ఆలాంటి దేవుని మనం తెలసు కోవటం ఓదార్పునిస్తుంది కదా? నీవు బాధింపబడుతున్నావా? ఎవరూ పట్టించుకోనట్లు కనిపిస్తుందా? దేవుడు పట్టించుకొంటాడు! నీవు ఆయనవైపు తిరిగితే, ఆయన సహాయం చేయగలడు, చేస్తాడు. అదే సమయంలో, నీవు ఆయన వాక్యానికి కృతాజ్ఞతతో విధేయత చూపాలని ఎదురు చూస్తున్నాడు. నీవు విధేయత చూపుతావా?

---

సూచనలు

[1]Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 169. [2]ఒక వేళ యెహోయాహాజు నిజంగా మీరి ఉంటాడు, కాని అతడు దేవునికి మొఱ్ఱ పెట్టి తరువాత అతని జీవితంలో కాని, ఇశ్రాయేలీయుల క్రియలలో గాని ప్రత్యక్ష మార్పు కనిపించలేదు (2 రాజులు 13:6 చూడుము). అతడు మారలేదని సూచిస్తుంది. నిజమైన మారుమనస్సు జీవితం మరియు క్రియల మార్పును కోరుకొంటుంది. [3]సమస్యలో ఉన్నప్పుడు ప్రజలు దేవుని వైపు తిరగాలి అను మాట సర్వసామాన్యమైన సత్యము. ఎవరైనా దేవునికి మొఱ్ఱపెట్టడంలో హాని ఏమిలేదు; అయితే నీవు దేవుని దీవెనలు తిరిగి పొందాలని కోరుకొంటే, క్రొత్త నిబంధనలో బోధింపబడిన పద్ధతిలో నీవు దేవుని వైపు తిరగాలి. [4]R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary,* vol. 4, *1 Kings-Job* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988), 224. [5]ఇశ్రాయేలీయులు "మునపటివలె స్వస్థానములలో కాపురముండిరి" అని చెప్పుటలో అర్థమేమి? C. F. Keil ప్రకారం, "శత్రువు చేత తీసుకొనిపోబడకుండ, తోలివేయబడకుండ మరల వారి ఇండ్లలోసమాధనముతో జీవించగలిగారు" (C. F. Keil

and F. Delitzsch, *The Books of the Kings,* trans. James Martin, Biblical Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.], 375).